# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి ...

శుక్రవారం 07 ఫిబ్రవరి 2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య

www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


### జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా

# చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలోజిల్లా పంచాయతీ అధికారి ( మిగితా 2లో )



### జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి

# పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్

మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ శాసనమండలి ఎన్నికల సందర్భంగా జిల్లాలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రెడ్డి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శుక్లా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పట్టబద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 416 మంది ఉపాధ్యాయులు, సుమారు 6 వేల మంది పట్టభద్రులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ వ్రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎం. సి. ఎం. సి. కమిటీ ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రచారాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని, ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిఘా బృందాలను ఏర్పాటుచేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఎలాంటి పొరపాట్లకి తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ( మిగితా...2లో )

# 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశిలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తీ వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళ్ళుతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గత పరీక్షలలో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని చదువుకోవాలి

### - జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

సోషల్ వెల్ఫేర్,బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ఆదిలాబాద్‌లో ఫ్రీ మెట్రిక్ వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమమును ప్రారంభించారు.విద్యార్థులకు ఎలాచదువుకోవాలి,గత పరీక్షలలో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని చదువుకోవాలని తెలియజేశారు.అనంతరం పదవతరగతి విద్యార్థులకు వార్షికపరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా సైకాలజీ మోటివేషన్ క్లాస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులో ఉండే భయం పోయే విధంగా ఎగ్జామ్లో మంచి మార్కులు వచ్చే విధంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ బి సి డి వో , ఏ ఎస్‌డిఓలు,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కే రాజలింగు,షెడ్యూల్ కులాల అభివృద్ధి బి.సునీత కుమారి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ అయిన తెలుగు కంటేశ్వర్, ఇంగ్లీష్ ప్రవీణ్, సైన్స్ రమాకాంత్ రెడ్,విట్టల్ ,సోషల్ సుశీల,మాథ్స్ మురళీధర్,హిందీ టీచర్లు,వసతి గృహ సంక్షేమ అధికార్లు సిబ్బంది 180 మంది విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కనపడని ఉగ్రవాది క్యాన్సర్

### - క్యాన్సర్ పై అవగాహన సదస్సు - సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి

**మందమర్రి,ఫిబ్రవరి06,సూర్య మేజర్ న్యూస్**

కనపడని ఉగ్రవాది క్యాన్సర్ అని, ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ మొదటి స్టేజీలోనే కనుక్కుంటే నివారణ కష్టం కాదని, క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో ట్రస్మా అధ్యక్షులు, పాఠశాల చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జిల్లా




లీగల్ సర్వీసెస్ అథారిటీ మంచిర్యాల వారిచే విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నాగమణి, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఏఐడి కౌన్సిల్ అడ్వకేట్ ఎండి సందాని పాల్గొన్నారు. (మిగితా2లో)

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

మొదటి పేజీ తరువాయి...



ఈ నెల 7వ తేదీలోగా పరిష్కరించాలని, పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటీషియన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా నిర్వహణలో భాగంగా ఎన్నికలలో ఉపయోగించవలసిన అన్ని రకాల రవాణా అవసరాలు, లభ్యత వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీలో భాగంగా సైబర్ సెక్యూరిటీ నిబంధనలకు అనుగుణంగా జిల్లా వెబ్‌సైట్ నవీకరణ, ఐ.టి. పనితీరు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పర్యవేక్షణ, సాంకేతిక మద్దతు అందించడం జరుగుతుందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, మీడియా మొదలైన వాటి కార్యకలాపాలపై ప్రతి రోజు నివేదికను రూపొందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాన్‌పవర్ నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, రాండమైజేషన్ ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలని, శిక్షణ నిర్వహణలో భాగంగా ఎన్నికల కార్యకలాపాలలో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు శిక్షణ అందించడం వివరాలు తయారు చేసుకోవాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లా రక్షణ ప్రణాళికలో భాగంగా రోజు వారిగా రక్షణ చర్యల నివేదిక, రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా పార్టీలు, అభ్యర్థుల వ్యయ పర్యవేక్షణ, అధికారులు, పార్టీల ప్రతినిధులకు ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై శిక్షణ, జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఇతర నోడల్ అధికారుల సమన్వయంతో నివేదికలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్‌ల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ / డమ్మీ బ్యాలెట్ షీట్ / బ్రెయిలీ బ్యాలెట్ ముద్రణ, ప్రింటింగ్ ప్రెస్, పంపిణీ సంబంధిత అంశాల పర్యవేక్షణ, మీడియా, సోషల్ మీడియా నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సమాచారం, పత్రికా ప్రకటనలు, ప్రెస్ సమావేశాల ఏర్పాట్లు, పత్రికా కత్తిరింపుల సమర్పణ, మీడియాతో సమాచార మార్పిడి, రోజు వారి నివేదికల నిర్వహణ, సోషల్ మీడియాపై పర్యవేక్షించి వివరాలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని ఓటరు హెల్ప్‌లైన్ 1950 నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల సంబంధిత కార్యచరణ రూపొందించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి....

వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారిలతో కలిసి ఎ.ఈ.లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైప్లైన్ల మరమ్మత్తులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో పైప్లైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందించే ఓవర్హెడ్ ట్యాంక్లను సమయానుసారంగా శుభ్రపరచాలని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన మిషన్ భగీరథ పనులను వెంటనే పునరుద్ధరించాలి

**- ఎంసిపిఐయూ పార్టీ డిమాండ్**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అర్ధంతరంగా నిలిచిపోయిన మిషన్ భగీరథ పనులను వెంటనే పునరుద్ధరించాలని ఎంసిపిఐయూ



పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైప్లైన్ అర్ధంతరంగా ఆపివేయడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. 34 వార్డులలో కొంతమందికి మిషన్ భగీరథ పైప్ లైన్ల కలెక్షన్ ఇచ్చి ఇంకా కొంతమందికి కలెక్షన్ ఇవ్వకపోవడం వల్ల, ప్రజలు అసలే ఎండాకాలం దృష్ట్యా ఇబ్బంది పడే ఛాన్సెస్ ఉన్నాయి. కావున ఇప్పటికైనా సంబంధిత స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్, అదేవిధంగా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ స్పందించి ఎక్కడైతే మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్ ఇవ్వలేదో వెంటనే కనెక్షన్ ఇచ్చి మిషన్ భగీరథ పంపులు నడిచే విధంగా సహకరించగలరని ఎంసిపిఐయు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనియెడల ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో 34 వార్డుల ప్రజలను కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## కనపడని ఉగ్రవాది క్యాన్సర్

**- సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరంలో ఎక్కడైనా కణజాలం అవసరం లేకుండా విపరీతంగా పెరిగిపోవడమే క్యాన్సర్ అని, మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. మలేరియా ఎయిడ్స్, క్షయవ్యాధి కలిపిన దానికంటే ఎక్కువ మంది ప్రతి యేట దాదాపు 10 మిలియన్ల మంది క్యాన్సర్ తో మరణిస్తున్నారని అన్నారు. 2030 నాటికి క్యాన్సర్ మరణాల సంఖ్య 13 మిలియన్లకు పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ కేసుల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మందిని నివారించవచ్చని చెబుతున్నారు. వ్యాధిని ముందుగానే గుర్తిస్తే, మరో మూడింట ఒక వంతు మందిని నయం చేసి సరైన చికిత్స చేయవచ్చునని తెలిపారు. క్యాన్సర్ పట్ల అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం ఎంతో అవసరం అని అన్నారు. నిరంతరం వ్యాయయం ఆరోగ్యకర జీవనశైలి మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ దరిచేరకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. ఆహారపు అలవాట్లు రేడియేషన్ ధూమపానం ఊబకాయం తదితరాలు క్యాన్సర్ కు కారకాలని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై విధిగా దృష్టి సాధించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు క్యాన్సర్ పై నృత్య రూపంలో వివరించారు. అనంతరం విద్యార్థులకు క్యాన్సర్ పై పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ప్రత్యేక పరీక్షలకు

## తప్పనిసరిగా హాజరు కావాలి

**- నిర్మల్ డీఈవో రామారావు**

**సోన్, ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు ప్రత్యేక పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలని నిర్మల్ డీఈవో రామారావు అన్నారు. గురువారం మండలంలోని జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలను డీఈవో ప్రార్థన సమయాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎక్కువగా అభ్యాసం పై దృష్టి పెట్టాలని, విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా, ప్రతిరోజు హాజరుకావాలని అలాగే ఉపాధ్యాయుల హాజరు పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతీరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అవసరమైన విషయాల్లో సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన సూచించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు అన్ని విషయాల సిలబస్ పూర్తిచేసి, అభ్యాసం పై దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి ఎక్కువగా స్లిప్ పరీక్షలు వ్రాయాలని తెలిపారు. జిల్లా లో గురువారం నుండి నుండి ప్రత్యేక అభ్యాస పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పరుస్తూ, విద్యార్థుల ప్రగతిని సమీక్షిస్తూ, విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునే విధంగా వారికి సూచనలు తెలియజేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని చార్ట్ రూపంలో ప్రదర్శనగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సమన్వయకర్త నర్సయ్య, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమ్మెకు సిద్ధమవుచున్న ఆర్టీసీ ఉద్యోగులు

**నిర్మల్ ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ డిపో ఉద్యోగులు ఈ నెల9వ తేదీ తర్వాత రాష్ట్ర జే.ఏ.సి.నాయకుల పిలుపు మేరకు నిర్ణయించిన తేదీన మేము సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ఈ రోజు నిర్మల్ డిపో ఎదురుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.ఎన్నికల మేనిపెస్టోలో పెట్టిన ఆర్టీసీ కి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 2017 పేస్కెలుకు సంబందించిన ఏరియర్స్ చెల్లించాలి, ప్రభుత్వములో విలీనప్రక్రియ అమలుచేసి 2021, పేస్కెలు అమలు పరచాలి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు,సదుపాయాలు కల్పించాలి. యూనియన్‌లను పునరుద్దించాలి,రిటైర్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలి, డి. ఏ.ఏరియర్స్ ఇవ్వాలి.పనిబారం తగ్గించాలి,ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కలిపించాలి.యాజమాన్యం వేధింపులు మానుకోవాలి.ఈ డిమాండ్‌లు నెరవేర్చని యెడల రాష్ట్ర జే. ఏ.సి. పిలుపు మేరకు మేము సమ్మెకు సిద్ధంగా ఉన్నామని నిర్మల్ డిపో గేట్ ముందర ధర్నాకు దిగారు.



## వేసవిలో త్రాగునీటిని నిరంతరంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కుమార దీపక్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

వేసవి కాలంలో మునిసిపల్ పరిధిలోని వార్డులలో త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా ప్రతి ఇంటికి నీటిని అందించే విధంగా



కార్యచరణ రూపొందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తాసిల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లతో కలసి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి వేసవికాలంలో త్రాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, మునిసిపాలిటీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ ఇతరత్రా పనులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. మునిసిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**జన్నారం, ఫిబ్రవరి 06, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని చింతగూడ, దేవుని గూడా గ్రామాలలో ఇటీవల రకరకాల కారణాలతో మృతి చెందిన కుటుంబాలను గురువారం ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా శ్యామ్ నాయక్ పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చింతగూడలో ఈనాడు దినపత్రిక విలేఖరి సత్యనారాయణ తండ్రి పోషన్న, అలాగే ఇదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పూదరి నగేష్ తోపాటు దేవుని గూడలో డాన్ శ్రీనివాస్ తల్లి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సైతం పరామర్శించారు. ఆమె వెంట నాయకులు ముత్యం సతీష్, రజాక్, మున్న, నోముల రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## ధ్వజస్తంభం ఏర్పాటుకు రూ.2.5 లక్షల విరాళం

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 6,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని అపురూప హరిహర ధర్మ క్షేత్ర ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా టీచర్స్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడాల రవీందర్ ద్వజస్తంభం ఏర్పాటుకు ఆయన రూ.2.5 లక్షల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్‌కు గురువారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు కుడాల రవీందర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దామోదర గురుస్వామి, కమిటీ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, భక్తులు సూది నరేష్, లింగన్న, ఆశన్న, బారె శ్రీధర్, పోతన్న, ఉషన్న, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు

### - మార్కెట్ కమిటి చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావ్

**జైనూర్ ఫిబ్రవరి 6 మేజర్ సూర్య న్యూస్**

జైనూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్ ఆధ్వర్యంలో నిర్వాహించిన పాలాభిషేకం కార్యక్రమము లో ముఖ్య అతిధి గా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ పాల్గోని సామాజిక,ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024 నిర్వహించి కుల గణన మరియు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంన్ని స్వాగతిస్తూ.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదవి కృష్ణ మండడి లింగు, మాజీ ఎంపీపీ అంబాజీరావు, వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌలత్, గంగారాం, కో ఆప్షన్ మెంబెర్ అఫ్రోజ్, రషీద్,సిద్దేశ్వర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కోవలక్ష్మి- పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్

**తిర్యాణి ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అని తిర్యానీ మండలం పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున మండల కేంద్రంలోని స్థానిక కొమరం భీం చౌరస్తాలో ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టపాసులు కాల్చి కేకులు కట్ చేసి కోవలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎంతో మంది బలహీన వర్గాలకు చేయూతని అందిస్తూ ఆసిఫాబాద్ నియోజవర్గ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నది ఎమ్మెల్యే కోవా లక్ష్మీ అని అన్నారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని. మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఆమెకు ఆ భగవంతుడు ఆరారోగ్యాలు సమర్పించాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కమల, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దుస్స మధుకర్, మాజీ ఉప సర్పంచ్ తోట లచ్చన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం రాజయ్య, కిలిశెట్టి శంకర్, గాయంగి మల్లేష్, తోట బాపు పొలాస రమేష్, ఆకుల సత్తయ్య పుల్లూరి శ్యామ్, రాగల్ల రాజమౌళి, యూత్ నాయకులు చేని కుమార్ అట్టెం సుమన్ బొడ్డు రవీందర్, గుర్రపు సాయి, అర్జున్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగలకు 11% రిజర్వేషన్ అందించాలి

**తలమడుగు ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్:**

సుప్రీంకోర్టు వర్గీకరణ అమలు చట్టబద్ధమైనదేనని ఎవరి రాష్ట్రాల్లో వాళ్ళు జనాభా ప్రాతిపదికన వర్గీకరణను అమలు చేసుకోవాలని సూచించడం జరిగింది కానీ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 32 లక్షల వరకు ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్ను కల్పిస్తూ ఆమోదించడం జరిగిందని ఈ నిర్ణయాన్ని తలమడుగు మండల మాదిగలు ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతిస్తూ తాత్కాలిక సంబరాలను చేసుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రేమేందర్ మాట్లాడుతూ మాదిగలకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని మా పోరాటానికి కరిగిన రాష్ట్రం కేవలం 9% ఇవ్వటం సమంజసం కాదు జనాభా ప్రతిపదికన మాకు 11% ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ విధివిధాలపై నడుస్తామని ఆయన చెప్పినట్టు ఏడో తారీఖున హైదరాబాద్లో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల ప్రదర్శన కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడడం జరిగింది మరో కొన్ని రోజుల్లో దాని గురించి వారు ప్రకటన చేస్తారు ప్రకటిస్తానని చేస్తారు అప్పటి వరకు వేచి చూస్తాం కచ్చితంగా మాదిగలకు రావాల్సిన హక్కులను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని లేనియెడలో లక్ష డబ్బుల వేల గొంతుల ప్రదర్శనను రాష్ట్ర రాజధాని ప్రభుత్వానికి మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని తెలిపారు. ఇందులో మాదిగ సంక్షేమ సంఘం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నిత్యడి నగేష్ పెగ్గెర్ల అరవింద్ ఎల్పుల శివ గోంటిముక్కులా అరవింద్ తోట ఆడెళ్లు సతీష్ ప్రశాంత్ వంశీ అశోక్ గంగన్న జాన్ తరుణ్ నడిపేనా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



కాంగ్రెస్ పార్టీ వరంగల్ బిసి డిక్లరేషన్లు అగ్రనేత బావి ప్రధాని రాహుల్ గాంధీ ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణను పూర్తి చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , అలాగే ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ బీసీల పక్షాన నిలబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నేడు బీసీ సంఘాల పూర్తి మద్దతుతో వారికి పాలాభిషేకం ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ తల్లి చౌక్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం బిసి కులగణన చేపట్టడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల వారికి అండగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడప నర్సయ్య, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ తోట సత్యం, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, పెంబి అధ్యక్షుడు సల్ల స్వప్నల్ రెడ్డి, నాయకులు జంగిల్ శంకర్, పరిమి సురేష్, మడిగేల గంగాధర్, మదిరే సత్యనారాయణ,తులాల శంకర్, బాశెట్టి నరసయ్య, మాసుల లక్ష్మీరాజ్యం, అడివాల శంకర్, గంగారెడ్డి రామ్ భీమయ్య, అశోక్, శ్రీనివాస్, రాజేశ్వర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

### - బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 06, సూర్య మేజర్ న్యూస్:**



న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులను సస్పెండ్ చేయాలని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక న్యాయస్థానం ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హనుమకొండ లో న్యాయవాది గంధం శివతో అమర్యాదగా, అనుచితంగా ప్రవర్తించి చేయి చేసుకున్న ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి బృందం తీరుపై మండిపడ్డారు. స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నట్లు వెల్లడించారు.పోలీసులు న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఈ చర్యకు పాల్పడిన సంబంధిత పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. నిరసనలో న్యాయవాదులు రాజేశ్వర్ రావు,కొమిరెడ్డి సత్తన్న,భూమా రెడ్డి,నరేందుల సురేందర్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్,ప్రదీప్,నేరెళ్ల రాజేశ్వర్,లక్ష్మీ రాజం, ఉమా రాణి, సంధ్య రాణి,కూడేల్లి అశోక్, తాజోద్దీన్,రెడ్డిమల్ల ప్రకాశం,గణేష్ పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

**సారంగాపూర్,ఫిబ్రవరి 06,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం చించోలి(బి)గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్




జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్, తెలంగాణ ఉత్తర రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి,జిల్లాస్థాయి,మండల స్థాయి ప్రతినిధులు విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్ మాట్లాడుతూ యువత గంజాయి,సిగరెట్,గుట్క,కోకాయిన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని,చివరకు ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు.తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా,వ్యసనాలకు లోనుకాకుండా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు,చిప్స్ ప్యాకెట్స్,చాక్లెట్స్ కు దూరంగా ఉండాలని వీటి వల్ల మనం అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేశారు.ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా,ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,మత్తు పానీయాల వల్ల భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్,ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ,నిర్మల్ జిల్లాలోని పలు మండలాల ప్రతినిధులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత,ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పసుపు పంటకు గిట్టుబాటు ధర నేరుగా మార్కెటింగ్ గురించి రైతులకు అవగాహన

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 6,సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణ్ చందా మండలంలోని పీచర రైతు వేదికలో రైతులు పండించే పసుపు పంటను గిట్టుబాటు ధరకు నేరుగా "ఐ.టి.సి" కంపెనీ వారికి ఎలా అమ్మాలి అనే దాని గురించి గురువారం వివరించడం జరిగింది. రైతులు పసుపు పంటలో అధిక మోతదులో క్లోరోపైరీఫాస్ రసాయనం వాడటం వలన పంట నాణ్యత తగ్గడం జరుగుతుందని ఎలాంటి కెమికల్ నిలువలు లేని పసుపుకి గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలపడం జరిగింది .ఈ అవకాశాన్ని మండల రైతులు సాధ్వినియోగం చేస్కోవాలని చెప్పారు.కొందరి రైతుల పొలం నుంచి నమూనాలు కూడా సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత్ రావు,ఏ.ఈ.ఓ. సుష్మిత,సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఐటిసి ప్రొక్యూర్మెంట్ డివిజన్ ఆఫీసర్ వెంకట్ గాంధీ,ఐటీసీ సీనియర్ ఆఫీసర్ నారాయణరెడ్డి , రైతులు పాల్గొనడం జరిగింది.



## రబీ లక్ష్యాల సాధన దిశగా సమన్వయంతో పనిచేయాలి - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ రైస్, రబీ 2024-25 లక్ష్యాల సాధన దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సంచాలకులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సి.ఎం.ఆర్., రబీ 2024-25 లక్ష్యాల సాధన దిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించాలని తెలిపారు. నిర్దేశిత సి.ఎం.ఆర్.లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పౌర సరఫరాల రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమిస్తూ లక్ష్యసాధనను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంద్రవెల్లి లో ప్రజావాణి..బహిరంగ విచారణ

**ఆదిలాబాద్ (ఇంద్రవెల్లి )ఫిబ్రవరి 6,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా మండల స్థాయిలో ప్రారంభం ఆయిన మండల స్థాయి ప్రజావాణి పైలెట్ కార్యక్రమంలో గతం వారం పది రోజుల నుండి పిర్యాదు దారులు చెప్పుకున్న సమస్యల గురించి వాటి పరిష్కారం గురించి గురువారం ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ విచారణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా,సబ్ కలెక్టర్ యువరాజ్,, ట్రైనీ కలెక్టర్. అభిగ్యాన్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వందల సంఖ్యలో పిర్యాదు దారులు పాల్గొన్నారు.వరుసగా ఒక్కొక్క పిర్యాదు దారులు తమ సమస్యను చెప్పటం వెంటనే సంభందించిన అధికారులు స్పందించటం జరిగింది. గ్యాస్ సబ్సిడీ లాంటి కొన్ని సమస్యలు అక్కడికక్కడే కూడా పరిష్కారం అయ్యాయి.ఎక్కువగా రుణ మాఫీ కాకపోవటం,భూమి పట్ట కాకపోవటం, ఆర్ఓఆర్ విరాసత్,ఆసరా పెన్షన్లు, విద్యుత్ సబ్సిడీ,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం రాకపోవటం లాంటి సమస్యలు దరఖాస్తు దారులు చెప్పారు.కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ప్రజావాణి మండల స్థాయిలో మన అదిలాబాద్ జిల్లాలోనే ప్రారంభం అయ్యింది అని సమస్యలతో ఉన్న ప్రజలు జిల్లా కేంద్రానికి,హైదరాబాద్ లాంటి దూర ప్రయాణాలు చేసి సమస్యలు చెప్పవలసిన అవసరం లేకుండా దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో చెప్పుకునే అవకాశం మళ్ళీ నెలలో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్న ప్రజలు,అధికారులు ఒకే సారి కలుసుకుని పబ్లిక్ హియరింగ్(ప్రజా విచారణ) అనేది మొదటి సరిగా వచ్చిన అవకాశమని అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.మండల స్థాయి ప్రజావాణి పైలెట్‌లో మండలంలో 251 మంది దరఖాస్తు పెట్టుకున్నారు దీంట్లో సుమారుగా 200 మంది ఈ రోజు బహిరంగ విచారణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సామాజిక కార్యకర్తలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేకాటరాయుళ్ల అరెస్ట్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 06, సూర్య మేజర్ న్యూస్:**

పేకాట స్థావరంపై దాడి చేసి పలువురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్టు ఎస్సై సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను గురువారం ఆకస్మిక దాడి చేసి ఏడుగురిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి,వారి వద్దనుండి 25,280/- రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఐదుగురు పేకటరాయుళ్లు పరారీలో ఉన్నారని వారిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టామన్నారు.ఈ దాడిలో ఎస్సై సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభం

**బోథ్, ఫిబ్రవరి 6,సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఏర్పడిన సోనాల మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ లను కలెక్టర్ రాజర్షి షా తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు సోనాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మండలం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల ఇక్కడి ప్రాంత ప్రజలకు దూరభారం తగ్గి ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల నుండి పొందే అనేక రకమైన సర్టిఫికెట్లను, సేవలను ఇప్పటి నుంచి ఇక్కడే పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కలెక్టర్, ఏడిసనల్ కలెక్టర్, ఆర్. డి. ఓ, సీ. ఓ బోథ్, సోనాల మండలాలకు చెందిన ఎమ్మార్వో,ఎంపీడీవోలు ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

**భైంసా టౌన్,ఫిబ్రవరి 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్గానిక్ పంటలను అందించాలని వాటిపైన అవగాహన కల్పించి కళాశాల ఆవరణలో కిచెన్ గార్డెన్,బొటానికల్ గార్డెన్,ఫ్లవర్ గార్డెన్ లను కళాశాల ప్రిన్సిపాల్‌కర్రోల్ల బుచ్చయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్ డా.సంతోష్ కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఆరె.రాజు,డా.ఓంప్రకాష్,సీనియంఅధ్యాపకులు రఘునాథ్, డా.భీమ్‌రావు, డా.పి.జిరెడ్డి,యు.రవికుమార్,డా.శంకర్,గుంత సుధాకర్, సురేందర్, కిషన్,మజర్,అబ్దుల్లా,వసి,రాజయ్య, రామ్మోహన్,కల్పన,శ్రావణ్య,అర్పియా,జాన్స ఉజ్మా, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి శిక్షణకు ఉపాధ్యాయుని ఎంపిక

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

ఈ నెల 6 నుండి 20 వరకు ఢిల్లీ లో సిసిఆర్టీ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ కు అశోక్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కీలు ఖగపతి ఎంపికయ్యారు. జాతీయ విద్యా విధానం 2020 పై శిక్షణకు హాజరు అవుతున్నట్లు సెక్రెట్ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణా రాష్ట్రం నుండి 9 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఎన్ఇపి 2020 న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో భాగంగా నూతన విద్యా విధానంలో వస్తున్న మార్పుల గూర్చి పప్పెట్రీలో శిక్షణ ఉంటుందని తెలిపారు. తాండూర్ మండల విద్యాధికారి మల్లేశం, స్కూల్ కాంప్లెక్స్ తాండూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు కీలు ఖగపతికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఢిల్లీలోని పాఠశాలల పనితీరు అంశాలపై కూడ శిక్షణ వుంటుందని తెలిపారు.

## ఘనంగా బలరాం జాదవ్ జన్మదిన వేడుకలు.

**నేరడిగొండ ఫిబ్రవరి 6. సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు అయిన బలరాం జాదవ్ జన్మదిన వేడుకలను ఆయన సొంత గ్రామం ధార్మిక్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు బిజెపి జిల్లా నాయకులు పతంగి బ్రహ్మానందం , మాధవరావు ఆమ్టే ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాల నుండి బలరాం జాదవ్ జన్మదిన వేడుకలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం మహా గొప్ప విషయమని పలువురు నాయకులు కొనియాడారు. రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణం కాపాడిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు గ్రామస్తులు పలువురు ఉన్నారు.

## రాష్ట్ర మాజీ మాజీ మంత్రి ఐ.కె.రెడ్డిని పరామర్శించిన మండల నాయకులు

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 6,సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోదరి ప్రొద్దుటూరి అరుంధతి ఇటీవల మరణించిన విషయం తెలిసి మండల నాయకులు గురువారం హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది.మంత్రి సోదరులు అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి , కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంత్రిని కలిసిన వారిలోఉమ్మడి ఆదిలాబాద్ డి.సి.సి.బి వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శాతం గంగారాం,తాజా మాజీ జె.డ్పి.టి.సి ఓస రాజేశ్వర్, మాజీ ఎం.పి.పి.లు కేశం రమేష్,ద్యావత్ పోశెట్టి, మాజీ సర్పంచులు అర్జున్ రెడ్డి, పడగెల గంగాధర్, ఉపసర్పంచ్ నారికట్లఅశోక్ నాయకులు ఐట్ల సుదర్శన్, శేఖర్, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



## బీసీ కులాల వారిగా జనాభాను ప్రకటించండి

**భైంసా టౌన్,ఫిబ్రవరి 06,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల వారీగా జనాభాను ప్రకటించాలని కోరుతూ బీసీ కులాలు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో బీసీల కులగణనలో జరిగినా అన్యాయానికి వ్యతిరేకంగా వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా బీసీ కులాల నాయకులు మాట్లాడుతూ కుల గణన అనేది రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా జరగలేదని,ఇందులో బీసీల జనాభాను తక్కువగా చూపి ఓసిల జనాభాను ఎక్కువ చూపడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఓసిలో అగ్రకుల పేదల కోసం కల్పించిన 10శాతం రిజర్వేషన్లను రద్దు చేసి అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి తెలిపారు.ఇకనైనా ప్రభుత్వం బీసీలకు న్యాయం జరపాలంటే మళ్లీ కుల గణన ప్రారంభించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ఎనపోతుల మల్లేష్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్,జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్,కసర శ్రీనివాస్,పద్మ శాలి సంఘం నాయకులు అసొంవార్ ప్రకాశ్,న్యమట్ వార్ లింగోజీ, ఆరెకటిక సంఘం,ముదిరాజ్ సంఘం సభ్యులు గాలి రాజు, రాహుల పోశెట్టి తదితరుల పాల్గొన్నారు.

## మూడో కన్ను... కేసు చేదనలో దన్ను - స్వీయ రక్షణ కోసం నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలి - మందమర్రి ఎస్సై రాజశేఖర్

**మందమర్రి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

కేసు చేదనలో నిఘా నేత్రాలు మూడో కన్ను లాంటివని, నిరంతరం కాపలకాసే సిసి కెమెరాలను ప్రతి ఒక్కరు తమ దుకాణాల్లో, ఇంటిలో ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రాజశేఖర్ కోరారు. పట్టణంలోని స్థానిక అన్నపూర్ణ టిఫిన్ సెంటర్లో హోటల్ యాజమాన్యం నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నాలుగు సీసీ కెమెరాలు రెండు సీసీ కెమెరాలు రహదారిని కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసినందుకు స్థానిక ఎస్సై రాజశేఖర్ టిఫిన్ సెంటర్ యాజమాని వెంకన్న ను వ్యాపారస్తుల సమక్షంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణకు దర్యాప్తులో సాక్షాదారాల సేకరణకు సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని. ప్రజలు తమ స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వ్యక్తిగత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న క్రమంలో, కనీసం ఒక్క కెమెరా అయినా బయటి ప్రదేశాన్ని, రోడ్డును కవర్ చేసే విధంగా ఉండాలని ప్రజలను కోరారు. నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పట్టణ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## జిల్లా చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కృష్ణకాంత్ ఆచార్య

**మందమర్రి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పట్టణంలోని పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు, డింగిరి కృష్ణకాంత్ ఆచార్య నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండీ సిరాజ్ ఉర్ రహమాన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ అర్చకులుగా పేద వారికీ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని కొనియాడుతూ వారి సేవలను జిల్లాలోని చదరంగం క్రీడాకారులకు అందించి వారిని ప్రోత్సహించాలని కోరారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా నియమితులైన కృష్ణ కాంతాచార్యులుకు పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పిల్లల్లో పోషణ లోపం నివారణ కార్యక్రమం

**చింతలమానెపల్లి, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్**

పిల్లల్లో పోషణ లోపం తగ్గించడం, నివారించడం కార్యక్రమంలో భాగంగా ఏ పి డి కార్యదర్శులకు, విఓఏలకు బాలాజీ అనుకోడ రైతు వేదికలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల్లో పోషణ పై అవగాహన కల్గి ఉండాలని, గ్రామాల్లో ప్రతీ ఒక్కరికి మహిళా సంఘాల ద్వారా పోషణ లోపం ఉన్న వారిని గురువారం గుర్తించి వారికి సరైన పోషణ అందేలా, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రామకృష్ణ, ఏపి ఎం లాల్, చంద్రశేఖర్, నాగరాణి, మండల ఎపిఎం దేవానందం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

